కింద పడ్డానని ఆగిపోకు,
తిరిగి ప్రయత్నం చేస్తే
విజయం నీదే
- అబ్దుల్ కలాం


# DD9 వార్త
తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 161 | బుధవారం, 28, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-


## బంగ్లాదేశ్ జర్నలిస్ట్‌లకు అక్రిడిటేషన్స్ తిరస్కరణ

**న్యూఢిల్లీ :** పంతానికి పోయి టీ20 వరల్డ్‌కప్ అవకా శాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్‌కు ఐసీసీ మరో షాకిచ్చింది. ప్రపంచకప్ మ్యాచ్‌ల కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దేశానికి చెందిన క్రీడా జర్నలిస్టులకు అను మతి నిరాకరించింది. దాదాపు వందకుపైగా అప్లికేషన్లను అంతర్జాతీ య క్రికెట్ మండలి తిరస్కరించి ంది దాంతో. తమ బోర్డు చేసిన తప్పిదానికి మమల్ని శిక్షించవద్దని వారు వేడుకుం టున్నారు. ఈ నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్స్ జారీని మరోసారి పరిశీలిసా మని ఐసీసీ వెల్లడించింది. భారత్‌లో వరల్డ్‌కప్ కోసం తమ జట్టును పంపబోమని బెట్టుచేసిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు వరుసగా షాక్?లు తగులుతున్నాయి. భద్రతా కారణాలను సాకుగా చూపి మేము ఆడమంటే ఆడమని పంతం పట్టినందుకు బంగ్లాదేశ్‌ను తప్పించిన స్కాంట్లాండ్‌కు అవకాశమిచ్చింది ఐసీసీ. ఇప్పుడు వరల్డ్‌కప్ కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న క్రీడా జర్నలిస్ట్‌లకు అనుమితివ్వలేదు ఐసీసీ.

# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

## - ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రంలోని ఏడు నగరపాలక సంస్థలు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. షెడ్యూల్ విడుదలతో తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నెల 28 వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30వ తేదీతో నామినేషన్ల స్వీకరణకు గడవు ముగియనుంది. ఈ నెల 31న స్క్రూటినీ నిర్వహించి పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడించనున్నారు. ఫిబ్రవరి 1న తిరస్కరణకు గురైన నామినేషన్‌లపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 3వ తేదీ నామినేషన్‌ల ఉపసం హరణకు తుదిగడువు. అదేరోజు అభ్యర్థులు తుది జాబితా ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 52 లక్షల 43 వేల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు.






- ఫిబ్రవరి 13న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

- మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగారా
- 116 మున్సిపల్ స్థానాలు, 7 కార్పొరేషన్లకు నోటిఫికేషన్
- ఓట్లు వినియోగించుకోనున్న 52 లక్షల మందికిపైగా ఓటర్లు
- రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు

- రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహణ
- రేపటి నుంచి ఈనెల 30 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఈనెల 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన

నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు

# భారత్ ఈయూ ఒప్పందం కుదిరింది

## - ప్రపంచమంతా దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ అంటున్నారు

**న్యూ ఢిల్లీ :** భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య కుదిరింది. ఇండియన్ ఎనర్జీ వీక్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రపంచ 25 శాతం, ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతు వాటా కలిగిన ఈ ఒప్పందాన్ని"మదర్ ఆఫ్ ఆల్ డీల్స్"గా ప్రధాని అభివర్ణించారు. సోమవారం ఈ కీలక ఒప్పందంపై సంతకాలు జరిగాయని మోదీ వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల 140 కోట్ల మంది భారతీయులకు, కోట్లాది మంది యూరోపియన్లకు అపారమైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భారత్- ఈయూ ట్రేడ్ డీల్ ప్రపంచంలోని రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య భాగస్వామ్యానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని చెప్పారు. బ్రిటన్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ ఇప్పటికే ఉన్న ఒప్పందాలకు ఇది అదనపు బలాన్ని ఇస్తుందని చెప్పారు. ప్రపంచ సప్లై చెయిన్ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా అంతర్జాతీయ వ్యాపారవేత్తలకు, పెట్టుబడిదారులకు భారత్ పట్ల నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కేవలం తయారీ రంగాన్నే కాకుండా, సేవా రంగాన్ని కూడా భారీగా విస్తరిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, తోలు, పాదరక్షలు వంటి రంగాలతో సంబంధం ఉన్న వారిని ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు. ఈ ఒప్పందం ఈ రంగాల్లోని వారికి ఉపయోగపడుతుందని వివరించారు."సోమవారమే అతి కీలకమైన భారత్- ఈయూ ఒప్పందం ఫైనల్ అయ్యింది. దీనిని ప్రపంచవ్యాప్తంగా మదర్? ఆఫ్ ఆల్ డీల్స్‌గా అభివర్ణిస్తున్నారు. ఈ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం 140 కోట్ల భారతీయులకు, కోట్లాది యురోపియన్



యూనియన్ దేశాలకు అనేక అవకాశాలను కల్పిస్తుంది. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారత్?లో తయారీకి మంచి జరుగుతుంది. దానితో పాటు తయారీతో సంబంధం ఉన్న రంగాలు కూడా బాగా విస్తరిస్తాయి. ఈ స్వేచ్ఛా వాణి?జ్య ఒప్పందం అంతర్జాతీయ వ్యాపారవేత్తలకు, పెట్టుబడిదారులకు భారత్ పట్ల నమ్మకాన్ని మరింత పెంచుతుంది. భారత్ ఈ రోజు అన్ని రంగాలలో ప్రపంచ భాగస్వామ్యంపై దృష్టి సారిస్తోంది. ఎనర్జీ రంగం విషయానికి వస్తే ఆ రంగంతో ముడిపడి ఉన్న వివిధ చోట్ల పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయి. ఈ డీల్? ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొదించడమేగాకుండా ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

## బంగ్లాదేశ్ జర్నలిస్ట్‌లకు అక్రిడిటేషన్స్ తిరస్కరణ

**న్యూ ఢిల్లీ :** పంతానికి పోయి టీ20 వరల్డ్‌కప్ అవకా శాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్‌కు ఐసీసీ మరో షాకిచ్చింది. ప్రపంచకప్ మ్యాచ్‌ల కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దేశానికి చెందిన క్రీడా జర్నలిస్టులకు అను మతి నిరాకరించింది. దాదాపు వందకుపైగా అప్లికేషన్లను అంతర్జాతీ య క్రికెట్ మండలి తిరస్కరించి ంది దాంతో. తమ బోర్డు చేసిన తప్పిదానికి మమల్ని శిక్షించవద్దని వారు వేడుకుం టున్నారు. ఈ నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్స్ జారీని మరోసారి పరిశీలిసా మని ఐసీసీ వెల్లడించింది. భారత్‌లో వరల్డ్‌కప్ కోసం తమ జట్టును పంపబోమని బెట్టుచేసిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు వరుసగా షాక్?లు తగులుతున్నాయి. భద్రతా కారణాలను సాకుగా చూపి మేము ఆడమంటే ఆడమని పంతం పట్టినందుకు బంగ్లాదేశ్‌ను తప్పించిన స్కాంట్లాండ్‌కు అవకాశమిచ్చింది ఐసీసీ. ఇప్పుడు వరల్డ్‌కప్ కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న క్రీడా జర్నలిస్ట్‌లకు అనుమితివ్వలేదు ఐసీసీ. ఈ విషయంపై బంగ్లా బోర్డు మీడియా అధ్యక్షుడు హంజద్ హొసేన్ తిరస్కరణకు కారణాలు తెలపాలని ఐసీసీని కోరాడు.

# అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలేస్తున్నారు

- బీఆర్ఎస్ నాయకులకు ఒంటి నిండా విషమే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వర్ధన్నపేటలో రూ.294 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వర్ధన్నపేట(వరంగల్):** రాష్ట్రంలో బీఆఎర్ఎస్ నేతలు అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని, అధికారం పోయిన నాటి నుంచి ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్? పట్ల విషం చిమ్ముతున్నారని రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. సోమవారం వర్ధన్నపేట పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మినీ స్టేడియం, ఓపెన్? జిమ్ సెంటర్, సబ్ జైలు, మునిసిఫ్ కోర్టు, డ్రైనేజీ, సీసీ రోడ్లు సుమారు రూ.294కోట్ల అభివృద్ధి పనులకు శం కుస్థాపన చేశారు.అనంతరం పట్టణంలో ఏ ర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజ ల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ఆనాటి ప్ర భుత్వంలో రూపొందిన మంచి పథకాలను కొనసాగిస్తూ ముం దుకు సాగుతున్నామని తెలిపా రు. రాబోయే ఏప్రిల్ నెలలో మళ్లీ కొత్త ఇళ్లు మంజూరి చేయడంతో పాటు అవి కాక మరో మూడుసార్లు ఇళ్లు మంజూరీ చే స్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, మునిసిపల్ కమిషనర్ సుధీర్ బాబు, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, డీసీసీ అధ్యక్షుడు అయూబ్ తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరిక మేరకు వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ.కోటి 30ల క్షల నిధులు ఇచ్చానని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేటలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా పని చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్?రావు ఏ ఒక్కరిని ఎదగనీయకుండా దృతరాష్టుని పాలన చేశాడని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలు తరిమికొడితే మళ్లీ వర్ధన్నపేట మునిసిపాలిటీపై అవాకులు, చవాకులు పేలుతున్నాడని దుయ్యబట్టారు.

# కేసీఆర్ దగ్గరున్న మొదటి దెయ్యం సంతోష్‌రావే




**హైదరాబాద్, జనవరి 27:** బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి సంతోష్ రావేనని ఆరోపించారు. ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా సగం ఇడ్లీ తిన్నారా అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్?కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారుఅలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్ హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు.

# మేడారంలా సమ్మక్కగుడివద్దపూజలు

**న్యూజిలాండ్ నుంచి మేడారానికి వచ్చిన మావోరి తెగ సభ్యులు**
**ప్రపంచ గిరిజన సంస్కృతుల మేళవింపు మేడారంలో**
**మొక్కులు,పూజా విధానాన్ని వివరించి జాతర విశిష్టతను వివరించిన మంత్రి సీతక్క**
**ముక్కుతో ముక్కు తాకే 'హోంగి' పద్ధతిలో పరస్పర గౌరవం**
**రెండు ప్రాచీన గిరిజన సంస్కృతుల అరుదైన సంగమం**
**మేడారం ఖ్యాతిని ప్రపంచానికి చాటిన సంఘటన**
**ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా మేడారం జాతర**
**అంతర్జాతీయ స్థాయిలో మేడారం గుర్తింపుకు మరో అడుగు**
**మావోరి తెగ సభ్యులతో కలిసి నృత్యం చేసి ప్రధాన ఆకర్షణగా నిలిచిన సీతక్క**







**మేడారం (ములుగు జిల్లా),డిడి9 వార్త:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ పండుగగా ఖ్యాతి గడించిన మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర అంతర్జాతీయ స్థాయిలో మరోసారి ప్రత్యేక గుర్తింపు సాధించింది. న్యూజిలాండ్‌కు చెందిన ప్రాచీన గిరిజన తెగ అయిన మావోరి తెగ సభ్యులు మేడారానికి వచ్చి సమ్మక్క--సారలమ్మలను దర్శించుకున్నారు,వారి సంప్రదాయ నృత్యాలు చేసేరు సీతక్క కూడా వారి తో పాటు కలిసి నృత్యం చేశారు,మంత్రి సీతక్క తో విదేశీయులు సెల్ఫీ దిగడం విశేషంగా ఆకట్టుకుంది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) మావోరి తెగ ప్రతినిధులకు మేడారం జాతర విశిష్టత, సమ్మక్క--సారలమ్మల చరిత్ర, ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాలను దగ్గరుండి వివరించారు. జాతర నిర్వహణలోని ప్రతి ఆచారం వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక భావాన్ని మంత్రి సీతక్క వివరించగా, మావోరి తెగ సభ్యులు ఆసక్తితో విన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఘట్టం ఏమిటంటే...

మావోరి తెగకు చెందిన సంప్రదాయ స్వాగత పద్ధతి అయిన ముక్కుతో ముక్కు తాకే 'హోంగి' విధానం ద్వారా వారు మంత్రి సీతక్కకు గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క కూడా అదే సంప్రదాయాన్ని అనుసరించి స్పందించడంతో, ప్రపంచంలోని రెండు ప్రాచీన ఆదివాసీ సంస్కృతులు ఒకే వేదికపై కలిసిన అరుదైన దృశ్యం మేడారంలో ఆవిష్కృతమైంది.

మావోరి తెగ సభ్యులు మాట్లాడుతూ,"సమ్మక్క--సారలమ్మల జాతర కేవలం ఒక పండుగ మాత్రమే కాదు... ఇది ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రకృతి, దేవతలు, మనుషుల మధ్య ఉన్న అనుబంధాన్ని ఇంత గాఢంగా ప్రతిబింబించే సంప్రదాయం ప్రపంచంలో చాలా అరుదు" అని ప్రశంసించారు. మేడారం ఖ్యాతి అంతర్జాతీయంగా మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ,"ప్రపంచంలోని అన్ని ఆదివాసీ సమాజాల మూలాలు ఒకేలా ఉంటాయి. మేడారం జాతర మన సంస్కృతి బలాన్ని ప్రపంచానికి చాటే వేదిక. న్యూజిలాండ్ మావోరి తెగ సభ్యుల రాక మేడారం గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది" అని పేర్కొన్నారు.

ఈ సంఘటనతో మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర ప్రపంచ గిరిజన సంస్కృతుల సంగమ వేదికగా మరోసారి నిలిచిందని స్థానికులు గర్వంగా చెబుతున్నారు.

మావోరి తెగ సభ్యులతో కలిసి

# మేడారం జాతర

## - రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



**హైదరాబాద్:** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలని కేసీఆర్ అన్నారు. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుందన్నారు.తెలంగాణ ఆదివాసీ గిరిజన సమాజాల సబ్బండ కులాల సంస్కృతి సాంప్రదాయాలకు పదేళ్ల బీఆర్ఎస్ పాలన పెద్దపీట వేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. గోదావరిలోయ పరివాహక ప్రగతితో సమాంతరంగా సాగిన ఆధ్యాత్మిక అభివృద్ధిని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో ప్రగతి తిరిగి పుంజుకొని, తెలంగాణ ప్రజలు సుభిక్షంగా జీవించేలా దీవించాలని సమ్మక్క సారలమ్మ దేవతలను కేసీఆర్ ప్రార్థించారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ (టీజీఎంఎస్) 2026 -27 ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల.




**బజార్ హత్నూర్, జనవరి, 27(డిడి9వార్త న్యూస్):-** 6వ తరగతి ప్రవేశాలకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదలైంది.ముఖ్యమైన తేదీలు ఇలాఉన్నవి.నోటిఫికేషన్ విడుదల : 17 జనవరి 2026.నాడు విడుదల అయినది. ఆన్?లైన్ దరఖాస్తు ప్రారంభం ఈ నెల:28 వ జనవరి నుంచి దరఖాస్తుకు చివరి తేదీ వచ్చే నెల 28 ఫిబ్రవరి హాల్ టికెట్లు డౌన్?లోడ్ : 9 ఏప్రిల్ 2026 నుంచి చేసుకోవాలి.ప్రవేశ పరీక్ష తేదీ : 19 ఏప్రిల్2026(ఆదివారం)ఉంటుంది.ఫలితాల వెల్లడి : మే నెలలో చేస్తారు.పరీక్షా విధానం 6వ తరగతి పరీక్ష ఉదయం 10:00 గంటలకు మొదలైమధ్యాహ్నం12:00వరకు.సబ్జెక్టులు : తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం), ఇంగ్లీష్లు ఉంటాయి.7వ తరగతి నుంచి 10వ తరగతుల వారికీ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటలకు మొదలై సాయంత్రం 4:00 కుముగుస్తుంది.ఆదర్శ బడులలో చేరిన వారికి కలిగే ప్రయోజ–ాలు.పూర్తిగా ఇంగ్లీష్ మీడియం విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు ఇస్తారు.ఉచితశీగా మధ్యాహ్నభోజనంఉంటుంది.బాలికలకు ఉచిత వసతి గృహసౌకర్యంఉంటుశీది.కనుక పిల్లలకు నాణ్యమైన చదువు కోసం పోషకులు వారి పిల్లలకు దరఖాస్తులను సమర్పించు కుంటానికి సమీపంలో గల ఆదర్శ బడులలో ప్రిన్సిపాల్ లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

# రూపాయి పతనం ఆకాశానికి వంట నూనె, పప్పులు, ఎరువుల ధరలు



**బజార్ హత్నూర్, జనవరి, 27(డిడి9వార్త న్యూస్):-** భారీగా దిగుమతి చేసుకుంటున్న వంట నూనెలు, పప్పులు, ఎరువుల ధరలు రూపాయి పతనంతో గణనీయంగా పెరిగాయి. గత ఆరు నెలల్లో వంట నూనె ధరలు 8–12%, పప్పుల ధరలు 6–9%,ఎరువులధరలు 10–15% పెరిగాయి. దీనివల్ల ప్రజల రోజువారీ ఆహార ఖర్చు, వ్యవసాయ ఖర్చుపెరిగి, పంటల ధరలు కూడా పెరుగు తున్నాయి. ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు కూడా ముడిసరుకుల దిగుమతి ఖర్చు పెరగడంతో 4–10% వరకు పెరిగాయి.

# నేరడిగొండ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ కు శుభాకాంక్షలు




**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9 వార్త న్యూస్)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేరడిగొండ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ కు యువ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు ఉత్తమ ఎస్సై పురస్కారం పొందిన సయ్యద్ ఇమ్రాన్ కు బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం, క్రాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు ప్రజల భద్రతకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని వారు తెలిపారు

# కూరగాయలు, పండ్ల సాగు చేసే రైతులకు 50%సబ్సిడీ పై ప్లాస్టిక్ క్రేట్లు.

**బజార్ హత్నూర్, జనవరి, 27,(డిడి9వార్త న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లాలోని కూరగాయలు, పండ్ల సాగు చేసే రైతులకు ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా భారీ రాయితీపై ప్లాస్టిక్ క్రేట్లు అందజేయనున్నామని ఉద్యానవన విస్తరణ అధికారి భూమయ్య మంగళవారం రోజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఒక్కో క్రేట్ అసలు ధర రూపాయలు 337 కాగా, ప్రభుత్వం ఇచ్చే 50 శాతం రాయితీతో రైతులకు కేవలం రూపాయలు 169 కే అందుబాటులో ఉందన్నారు.అర్హులైన ప్రతి రైతు గరిష్టంగా 40 క్రేట్లవరకుతీసుకోవచ్చునని అన్నారు.పండ్లు,కూరగాయలు పండించేరైతులుఈఅవకాశాన్ని ఉపయోగించు కోవచ్చున్నారు.పంట నాణ్యత దెబ్బతినకుండా రవాణా చేసుకునేందుకు ఈ క్రేట్లు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు తక్షణమే తమ దరఖాస్తులతో ఉద్యాన శాఖను సంప్రదించాలని సూచించారు. ఉద్యాన శాఖ విస్తరణ అధికారి భూమయ్య ఫోన్ నెంబర్ 9440203768లో సంప్రదించాలని తెలిపారు.దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు :
1.పట్టా పాస్ బుక్,2.ఆధార్ కార్డు,3.బ్యాంకు అకౌంట్,4.పాస్ ఫోటో సైజ్ ఫోటో,5. ఙనూూ పేరు మీద తీసిన డిడి లేదా ఖూ×– ంఝఅవతీ ద్వారా పేమెంట్ చేసిపొందవచ్చు.
రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని అధికారి పేర్కొన్నారు.

# ఘనంగా పూలజీ బాబా ధ్యానమందిర 26 వ వార్షికోత్సవం







**బజార్ హత్నూర్, జనవరి, 27(డిడి9వార్త న్యూస్):-** బజార్హత్నూర్ మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన మందిరం 26 వార్షికోత్సవశీ మంగళవారం రోజు నిర్వహించారు. ధ్యాన మందిరంలో ఒక రోజు ముందు నుంచి భజనలు, కీర్తనలు చేశారు. ఉదయం నుంచి పూలజీ బాబా శిష్యులు బజార్ హత్నూర్ గ్రామస్తులు, చుట్టు పక్కన గల వారు ఈ ధ్యాన మందిరంకు వచ్చిధ్వజస్తంభం వద్ద పూజలు చేసి టెంకాయలు కొట్టారు.పూలజీ బాబా చిత్ర పటానికి ఉదయం పూటనే దూప, దీప,పుష్ప, పత్రాలు సమర్పణ చేసి,జ్యోతి వెలిగించి పూలజీ బాబా ధ్యానమందిరం ప్రదాన కేంద్రం ఐన పట్నాపూర్ నుంచి వచ్చిన పెద్దలు ప్రవచనాలు వినిపించారు.ఈ సందర్బంగా వారు ప్రవచిస్తూ పూలజీ బాబా అనుసరించిన మార్గంలో నడచి ముక్తిని పొందాలనిసూచించారు.ఈ ధ్యాన మందిరం ఒక జాతరలాగా కొనసాగింది.ధ్యాన మందిర సమీపాన వివిధ రకాల దుకాణ సముదాయాలు వెలిశాయి.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.పులాజీ బాబా ధ్యానమందిరం కమిటీ వారు భక్తులకు సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో బజార్ హత్నూర్ గ్రామ పెద్దలు , మహిళలు, పిల్లలు పెద్ద మొత్తంలో హాజరు అయ్యారు.

# హంటర్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం ౨ి నెలల గర్భిణీ డాక్టర్ మృతి



**వరంగల్, జనవరి, 27(డిడి9వార్త న్యూస్):-**వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 నెలల గర్భిణీ అయిన డాక్టర్ మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న డాక్టర్?ను లారీ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది.వివరాల ప్రకారం.. కొలంబియా ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో హంటర్ రోడ్డులో వేగంగా వచ్చిన లారీ ఆమె ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ మమతను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు.డాక్టర్ మమత 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ఘటన మరింత విషాదంగా మారింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ఈ ప్రమాదం పట్ల వైద్య వర్గాలు, స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, హంటర్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ,రోడ్డుభద్రతచర్యలు మరింత కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధి వైపు పిప్పిరి అడుగులు

**రాష్ట్రా ప్రభుత్వం చొరవతో దూసుకుపోతున్న పిప్పిరి గ్రామసర్పంచ్**






**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9 వార్త న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా ఉన్నప్పుడునిర్వహించిన చారిత్రక పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుండి ప్రారంభించారు ప్రారంభించినాడు ఇచ్చిన మాట విధంగా అధికారంలోకి రాగానే పిప్పిరి గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీసుకొని గ్రామంలో ఉన్న సమస్యలన్నింటికీ పరిష్కారం దొరికే విధంగా అధికారులను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించారు బట్టి విక్రమార్క ఆదేశానుసారం గ్రామంలో అన్ని కాలనీలలో సిసి రోడ్లు, డ్రైన్లు వెంటనే మంజూరు చేసి అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారు ఒకప్పుడు సామాన్య గ్రామంగా ఉన్న పిప్పిరి నేడు ఆదర్శ గ్రామంగారూపుదిద్దుకుంటుంది రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి దానికి తోడు నూతన పాలకవర్గం ఏర్పాటు కావడంతో సర్పంచ్ నేతృత్వంలో పిప్పిరి గ్రామాన్ని జిల్లాలోని ఒక రోల్ మోడల్ గా నిలబెడుతూ పారిశుద్ధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పారదర్శకత కనబడుతున్నాయి సర్పంచ్ దూరదృష్టితో విద్య మరియు ఆరోగ్యం పై ప్రజలను అవగాహన పరుస్తూ పాఠశాలల ఆధునీకరణ అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, ఆరోగ్య ఉప కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన, రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి నిర్వహించడంలో సఫలమయ్యారు వ్యవసాయంపై ఆధారపడిన ఈ గ్రామంలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు భవిష్యత్తులో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీ అందించడం వల్ల రైతులు రైతు కూలీలకు సంవత్సరం కాలం పాటు ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది, దానితోపాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడం వల్ల రైతుల పొలాల అభివృద్ధితోపాటు నీటి నిల్వలు పెరుగుతున్నాయి దీని ద్వారా ఎండాకాలంలో కూడా నీటి లభ్యత అవకాశాలు పెరిగాయి ఫలితంగా వలసలు తగ్గి గ్రామస్తులు స్వగ్రామంలోనే గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా పంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనపై, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి దత్తతపై, సర్పంచ్ పై మారింత నమ్మకం పెరిగింది ఏదేమైనా ఉపముఖ్యమంత్రి దత్తత వల్ల తమ ఊరి రూపురేఖలు మారాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# బాలికల భద్రతలో నిర్లక్ష్యం వహిస్తే సహించం: కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- అమ్దాపూర్ కేజీబీవీ ఆకస్మిక తనిఖీ**
**- విద్యార్థినులకు పాఠాలు బోధించి, చాక్లెట్లు పంపిణీ చేసిన కలెక్టర్**





**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ మండలం అమ్దాపూర్ లోని కేజీబీవీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, విద్యార్థుల హాజరు పట్టికలను నిశితంగా పరిశీలించారు. ఇటీవల బాన్సువాడ మండలం బోర్లం పాఠశాలలో జరిగిన విషాద సంఘటనను గుర్తు చేస్తూ కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీలోకి బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని, విద్యార్థినులను వారి తల్లిదండ్రులు వస్తేనే ఇంటికి పంపాలని ఆదేశించారు. తరచూ సెలవులపై ఇంటికి వెళ్లే బాలికల విషయంలో ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ 8వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులకు పాఠాలు బోధించారు. వారి విద్యా సామర్థ్యాన్ని ప్రశ్నల ద్వారా అంచనా వేసి, చక్కగా చదువుకోవాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థినులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే ధైర్యంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని బాలికలకు సూచించారు. పాఠశాల చుట్టూ తక్షణమే ప్రహారీ గోడ నిర్మించాలని, ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ వైరింగ్ సరిచేయడంతో పాటు, అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని వంట ఏజెన్సీని ఆదేశించారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, ఎంఈఓ నాగయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా భరోసా కేంద్రాలు

- అదనపు డీసీపీ బస్వా రెడ్డి
- ఎస్.ఆర్‌జూనియర్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం




**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** అన్యాయానికి గురైన పిల్లలకు, మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారిలో మానసిక స్థైర్యాన్ని నింపడమే భరోసా కేంద్రాల



ప్రధాన లక్ష్యమని అదనపు డీసీపీ (అడ్మిన్) జి.బస్వా రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు.. భరోసా కేంద్రం మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వినాయక్‌నగర్‌లోని ఎస్.ఆర్ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ.. పోక్సో కేసుల్లో బాధితులు ఎదుర్కొనే శారీరక, మానసిక వేదన లను గుర్తించి వారికి తక్షణ సహాయం అందించేందుకు భరోసా కేంద్రాలు వేదికలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. పిల్లలు తమపై జరుగుతున్న అన్యాయాలను భయపడకుండా నమ్మకమైన పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పోక్సో చట్టం ప్రాధాన్యతను వివరిస్తూ.. పిల్లల హక్కుల పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇస్తూ.. స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బస్వా రెడ్డి హితవు పలికారు. అనంతరం వార్షికోత్సవ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఐ.దేవేందర్ రెడ్డి, 4 టౌన్ సీఐ సతీష్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ రోజా, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లిలో కోతుల తరిమివేత కు వినూత్న ప్రయోగం

**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో గత కొంతకాలంగా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కోతుల బెడదకు చెక్ పెట్టేందుకు గ్రామ పంచాయతీ వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. కోతులను భయపెట్టి తరిమికొట్టేందుకు ఎలుగుబంటి వేషధారణను ప్రయోగిస్తోంది. గ్రామంలో ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతున్న కోతులతో ప్రజలు బయటకు రావాలంటేనే భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, పాలకవర్గంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. కోతుల బెడదపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో వాటిని భయపెట్టేందుకు మూడు ఎలుగుబంటి మాస్కులను తెప్పించారు. పంచాయతీ సిబ్బంది ఈ మాస్కులను ధరించి,



కోతులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తిరుగుతూ వాటిని తరిమివేస్తున్నారు. సర్పంచ్ హారిక మాట్లాడుతూ.. కోతులను పట్టుకోవడం కంటే ఈ పద్ధతి ద్వారా వాటిని ఊరి నుండి పంపించడం సులభమని భావించి ఈ ప్రయోగం చేస్తున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్ మాట్లాడుతూ.. గతంలో చందాలు వసూలు చేసి కోతులను పట్టించినా ఫలితం లేకపోయిందని, అందుకే ఇప్పుడు ఈ వినూత్న ఆలోచన చేశామన్నారు. గ్రామంలో కోతుల బెడదను పూర్తిగా తొలగించే వరకు ఈ ప్రయత్నం కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జమున, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి పనుల లక్ష్యాన్ని పూర్తి చేయాలి : ఎంపీడీఓ సంతోష్ కుమార్

**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని భీంగల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో రోజువారీగా కనీసం 50 మంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అలాగే నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ ఏడాది నాణ్యమైన



మొక్కలను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన నిధుల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీఓ స్పష్టం చేశారు. పెండింగ్?లో ఉన్న పేమెంట్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీఓ జి.నర్సయ్య, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల నివారణే లక్ష్యం

- క్షేత్రస్థాయిలో హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక నిఘా ఉండాలి
- ఏఎన్‌ఎంలకు శిక్షణలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.రాజశ్రీ స్పష్టీకరణ




**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** జిల్లాలో మాతా శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేస్తోంది. గర్భిణుల్లో ప్రాణాంతక సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, వారికి మెరుగైన చికిత్స అందించేలా నిజామాబాద్ గంగస్థాన్?లోని ఐఎంఏ హాల్‌లో ఏఎన్‌ఎంలకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. రాజశ్రీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రసవ సమయంలో ఎదురయ్యే సంక్లిష్టతలను ముందుగానే పసిగట్టడం




ద్వారా మాతా శిశువుల ప్రాణాలను కాపాడవచ్చని డాక్టర్ రాజశ్రీ తెలిపారు. 12 వారాల్లోపు గర్భిణుల నమోదు వంద శాతం పూర్తి కావాలని, అప్పుడే వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి అవగాహన ఉంటుందని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి ఎత్తు, బరువు, రక్తహీనత వంటి అంశాలను నమోదు చేయాలని, ఏఎన్‌ఎంలు హైరిస్క్ కేసులను ప్రసవం అయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఏఎన్‌ఎం వద్ద తమ పరిధిలోని గర్భిణుల సమగ్ర జాబితా ఉండాలని, మదర్ ఇన్ – మదర్ అవుట్ పద్ధతిలో సమాచార మార్పిడి జరగాలని సూచించారు. రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్లు డాక్టర్ కావ్య, డాక్టర్ శర్వాణి శిక్షణలో భాగంగా గర్భిణుల్లో వచ్చే వివిధ ప్రమాద సంకేతాలను వివరించారు. ముఖ్యంగా తీవ్రమైన రక్తహీనత, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, క్షయ, హెచ్ఐవి, జాండిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు, పిండం ఎదుగుదల లేకపోవడం, కదలికలు తగ్గడం, మానసిక సమస్యలు మరియు గర్భధారణ సమయంలో వచ్చే మధుమేహం వీటిని గుర్తించిన వెంటనే ప్రసవ ప్రణాళిక సిద్ధం చేసి, అవసరమైతే ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రెఫర్ చేయాలని తెలిపారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ.. నిజామాబాద్ డివిజన్ మొత్తం మరియు బోధన్ డివిజన్ లోని 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన 225 మంది ఏఎన్‌ఎంలకు ఎల్.ఎం.ఎస్ యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ యాప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేయడం వల్ల అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని మిగతా ఏఎన్‌ఎంలకు కూడా విడతల వారీగా ఈ శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్?డబ్ల్యూఈఈఓ జాహిద్ హఫీజ్, డీపీహెచ్?ఎన్ఓ సరళ, డీసీఎం వినోద్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- జనవరి 28 నుంచి నామినేషన్ల స్వీకరణ
- ఫిబ్రవరి 11న పోలింగ్




**కామారెడ్డి, జనవరి 27(డిడి9 వార్త) :** రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి రెండవ సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్?ను విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం అధికారికంగా షెడ్యూల్?ను ప్రకటించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్?లో నిజామాబాద్ కలెక్టరేట్ నుండి ఇన్?చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ~ాజూదీ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. అలాగే కామారెడ్డి కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ తదితర జిల్లా అధికారులు హాజరయ్యారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాల ప్రకారం జనవరి 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. జనవరి 31న నామినేషన్ల పరిశీలన నిర్వహించి, చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను అదే రోజు ప్రకటిస్తారు. ఫిబ్రవరి 1 వరకు అప్పీళ్లు దాఖలు చేసుకునే అవకాశం కల్పించగా, ఫిబ్రవరి 2న అప్పీల్స్?ను పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 3న నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. తుది అభ్యర్థుల జాబితా ఫిబ్రవరి 3న మధ్యాహ్నం తర్వాత విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనుండగా, అవసరమైతే ఫిబ్రవరి 12న రీ--పోల్ చేపడతారు. ఫిబ్రవరి 13న ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టి, లెక్కింపు పూర్తైన వెంటనే ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఎన్నికల కమిషనర్ కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న కాలంలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో ఉన్న రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు తదితర ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్?లో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ



**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** ఏ.కె.జి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని తట్టికోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రమోద్ చిన్న, అవాజ్, సానా పటేల్ హాజరై విద్యార్థులకు అట్టలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి, ఏకాగ్రతతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సామాజిక సేవా దృక్పథంతో విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేస్తున్న ఏ.కె.జి వెల్ఫేర్ సొసైటీ సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్, ఉపాధ్యాయులు సురేష్, బసవరాజ్, ఇందుర్ లలిత, శిరీష, చంద్రకళ, గాయత్రి, సంతోషి, రాజు, నయీమ్, సావిత్రి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం యాసంగి పెట్టుబడి సాయం రైతు భరోసాను తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్మల గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి నాట్లు వేసి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం సాయం అందించడంలో జాప్యం చేస్తోందని మండిపడ్డారు. డిసెంబర్ లోపు, సంక్రాంతికి వేస్తామని చెప్పి కాలయాపన చేయడం సరికాదన్నారు. ఒకపక్క అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, మరోపక్క భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం అంచనా వేసినా ఇంతవరకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పార్వతి రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో వి.బి.జి. రామ్ జీ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని, రోజువారీ కూలీని రూ. 600లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టి నడిపి నాగన్న, మండల నాయకులు మిద్దె పెద్దులు, పసుల గోపాల్, సిద్ధ పోశెట్టి, గంగారెడ్డి, మన్నె పోశెట్టి, ఎర్రన్న, సర్వే సర్, నాగం జలన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు తావుండొద్దు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

- బోధన్ విజయ మేరీ పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్?లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని



గదులు, ఎన్నికల సామగ్రి నిల్వ, పంపిణీకి ఉన్న వసతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. రవాణా, వాహనాల పార్కింగ్ సదుపాయాలతో పాటు భద్రతాపరమైన అంశాల్లో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సాఫీగా సాగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రీ-పోలింగ్?కు ఆస్కారం ఉండకూడదని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే విద్యుత్ సేవలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :**




ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను నేరుగా ప్రజల నుంచి అడిగి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యుత్ శాఖ ఏఈ కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి, లో-వోల్టేజీ సమస్యలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, శిథిలావస్థకు చేరిన స్తంభాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల ఫిర్యాదుల కోసం వేచి చూడకుండా, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించడమే ప్రజాబాట ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా నాణ్యమైన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ మెన్లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్కారీ బడికి అండగా సాయిబాబా ఆలయ వ్యవస్థాపకుడు



**ఎడపల్లి, జనవరి 27:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా మరమ్మతులు పూర్తి చేసుకున్న అదనపు తరగతి గదిని విజయవాడ 'సత్యమసి హిమాలయ ఆశ్రమ' పీఠాధిపతి వేదానంద సరస్వతి మహారాజ్ మంగళవారం ప్రారంభించారు. ఎడపల్లి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకుడు వెంకటేశ్వర శర్మ తన సొంత నిధులు రూ. లక్ష వెచ్చించి ఈ గదికి అవసరమైన మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుష్మ, సాయి, భక్తులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాగేపల్లి బడికి ప్రజాప్రతినిధుల అండ



**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు అండగా నిలిచారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సామాగ్రిని అందజేశారు. గ్రామ సర్పంచ్ ఆవుల సవిత నరేష్, ఉపసర్పంచ్ జ్యోతి, పాలకవర్గం సభ్యులు కలిసి పాఠశాలకు 6 టేబుళ్లు, అంగన్?వాడీ చిన్నారుల కోసం 20 కుర్చీలను బహుకరించారు. అదేవిధంగా మాతృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సాయిలు 5వ తరగతి విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కారోబార్ మహేష్ తన వంతుగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు, దాతలు చూపిస్తున్న చొరవను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణం కుటుంబానికి వెలుగు : ఎస్సై ముత్యాల రమ



**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ పేర్కొన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సంఘం సభ్యులు, సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అరైవ్ అలైవ్ అనే నినాదంతో పోలీసు శాఖ ప్రమాదాల నివారణకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వారు ప్రాణాలు కోల్పోతే, ఆయా కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు నిర్లక్ష్యం వీడి, హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించుకోవడం వంటి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుని కుటుంబ సభ్యులకు ఆనందాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న కేర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** నిజామాబాద్‌లోని కేర్ డిగ్రీ కళాశాల వేదికగా ఈ నెల 29న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరుణ్ మోటార్స్, మెడ్‌ప్లస్ ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గురువారం ఉదయం 10 గంటలకు తమ రెజ్యూమ్, విద్యార్హత పత్రాల జిరాక్స్ ప్రతులతో కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. ఈ ఉద్యోగ మేళాకు టాస్క్ మేనేజర్ రఘుతేజ హాజరవుతారని, డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి బదిలీ

**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** నిజామాబాద్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ఎల్.రాజా వెంకట్ రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో సైబరాబాద్? కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ లో ఏసీపీగా పనిచేస్తున్న బి.ప్రకాష్? నిజామాబాద్? ఏసీపీగా రానున్నారు. రాజా వెంకట్ రెడ్డి 2024 ఫిబ్రవరి 16న నిజామాబాద్? ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. సుమారు రెండేళ్ల పాటు ఇక్కడ సేవలందించిన ఆయనను హైదరాబాద్?లోని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. నిజామాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేసిన రాజా వెంకట్ రెడ్డి బదిలీ కావడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది. త్వరలోనే నూతన ఏసీపీగా బి.ప్రకాష్ బాధ్యతలు చేపట్టనున్నారు.

# పొతంగల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**- అంబులెన్స్ సేవలు, వైద్య రికార్డుల పరిశీలన**







**బాన్సువాడ, జనవరి 27(డిడి9 వార్త):** పొతంగల్ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి డా. రాజశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న 108 అంబులెన్స్ రికార్డులను తనిఖీ చేసి, అంబులెన్స్ సిబ్బంది నిర్వహిస్తున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా ప్రసవ కేసులు ఎక్కువగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆసుపత్రి వైద్యాధికారి డా.కరుణ్ను అడిగి ఆసుపత్రిలోని వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఓపీ సేవలు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి చుట్టుపక్కల ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, మందుల నిల్వలు తదితర అంశాలను జిల్లా వైద్యాధికారి పరిశీలించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సిబ్బందితో పాటు 108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

**జిల్లాలో ఒకే రోజులో 38 మందికి కోర్టు శిక్షలు**

**10 మందికి ఒక రోజు జైలు, 38,000 జరిమానా విధింపు**

**కామారెడ్డి, జనవరి 27(డిడి9 వార్త):** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులపై కోర్టులు కఠిన చర్యలు తీసుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 38 మందిని కోర్టు ముందు హాజరుపరచగా, 10 మందికి ఒక రోజు జైలు శిక్షలు విధించడంతో పాటు మొత్తం ?38,000 జరిమానాలు విధించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమే కాకుండా అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడమేనని తెలిపారు. క్షణిక ఆనందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి నిండు జీవితాలను నాశనం చేయవద్దని హితవు పలికారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా ప్రయాణించాలని కోరారు.





# సంగీత మృతికి బాధ్యురాలైన ప్రిన్సిపాల్ సునీతను వెంటనే అరెస్ట్ చేయాలి

**- రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి**

**వామపక్ష విద్యార్థి సంఘాల హెచ్చరిక**



**బాన్సువాడ, జనవరి 27(డిడి9 వార్త):** బోర్లం బాలికల గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని సంగీత మృతి ఘటనపై వామపక్ష విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనకు నేటికి మూడు రోజులు గడుస్తున్నా ప్రధాన నిందితురాలిగా పేర్కొంటున్న ప్రిన్సిపాల్ సునీతను అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించాయి. బాన్సువాడ పట్టణంలోని ఆర్?ఎన్?బీ గెస్ట్ హౌస్?లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీడీఎస్?యూ జిల్లా అధ్యక్షుడు ఎన్. బాల్?రాజ్ మాట్లాడుతూ విద్యార్థిని సంగీతను ప్రిన్సిపాల్ సునీత తన వ్యక్తిగత పనులకు వాడుకోవడం వల్లే ఈ దారుణ హత్యకు సమానమైన ఘటన జరిగిందని తీవ్రంగా విమర్శించారు. ఒక నిండు ప్రాణం బలైపోవడానికి బాధ్యురాలైన ప్రిన్సిపాల్ సునీత విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, సంగీత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ సునీతపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, 420 సెక్షన్‌తో పాటు నాన్‌బెయిలబుల్ కేసులు బుక్ చేసి జైలుకు పంపాలని, శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ప్రిన్సిపాల్ సునీత నివాసాన్ని ముట్టడిం చడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగుతామని వామపక్ష విద్యార్థి సంఘాలు స్పష్టం చేశాయి. ఈ సమావేశంలో ఏఐఎస్?ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘురామ్ నాయక్, టీఎస్?పీ జిల్లా అధ్యక్షుడు మావురం శ్రీకాంత్, డీఎస్?ఎఫ్?ఐ జిల్లా అధ్యక్షుడు జీవన్ రాథోడ్?తో పాటు కుషాల్, రమేష్, మైపాల్, సుభోద్ సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే విద్యార్థుల భవిష్యత్తు : కోడాలి కిషోర్

**- ఇందూర్ హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫేర్**












**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నిత్యజీవితంలోని సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు కనుగొన్నప్పుడే నిజమైన విద్యార్థులుగా రాణిస్తారని ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కోడాలి కిషోర్ అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్?ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రదర్శనలో 600 మంది విద్యార్థులు రూపొందించిన 200 వినూత్న ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన హైడ్రో సిస్టం కరెంట్, సోలార్ ప్రాజెక్ట్స్, మైక్రో సిస్టమ్ కరెంట్ నమూనాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు తమ పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. చదువుతో పాటు ప్రయోగాలు చేయడం వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుందని కిషోర్ పేర్కొన్నారు. విద్యార్థులు తయారు చేసిన వాషింగ్ మెషిన్, అగ్రికల్చర్ ప్రాజెక్టులు వారి కార్యదక్షతకు నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని గొప్ప ఆవిష్కరణలు చేసి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# జీతాల కోసం రూ.కోట్లలో అప్పులు మరి లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి




**సింగరేణి :**సంస్థ చూపుతున్న లాభాల గణాంకాలు, ఆర్థిక పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నెల నెలా ఉద్యోగుల జీతాలకు, నిర్వహణ వ్యయాలకు చెల్లించడానికే సొమ్ముల్లేక బ్యాంకుల నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ పేరిట ఒక్కో నెలలో రూ.200 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు అప్పులు తెస్తున్న ఈ సంస్థకు, రూ.వేల కోట్ల లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని కేంద్ర బొగ్గు శాఖ ఆరా తీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు : పదేళ్లుగా ఈ సంస్థ బయటికి చూపుతున్న ఆర్థిక గణాంకాలు, ప్రకటిస్తున్న లాభాల్లో వాస్తవాలన్నీ సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దేశంలోని అన్ని బొగ్గు కంపెనీల మొత్తం ఉత్పత్తిలో సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు. పైగా కోల్? ఇండియా, మహానది కోల్‌ఫీల్డ్స్ వంటి ప్రధాన కంపెనీల బొగ్గు రేటు కన్నా సింగరేణి వసూలు చేస్తున్న ధర 100 శాతం అధికంగా ఉంటోంది. ఇంత భారీగా ధరలు వసూలు చేస్తున్న సంస్థ, నెలనెలా బ్యాంకుల నుంచి రుణాలు ఎందుకు తెస్తోందని కేంద్రం ఆరా తీసినట్లు తెలుస్తోందిసింగరేణి సంస్థలో రూ. కోట్లలో అప్పులు – మరి లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని కేంద్రం ఆరా! విద్యుదుత్పత్తి సంస్థలపై ఆర్థిక భారం : సింగరేణి నుంచి ఇంత ఎక్కువ ధరలకు బొగ్గును కొంటున్న తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల విద్యుదుత్పత్తి సంస్థలపైనా అధిక ఆర్థికభారం పడుతోందని కేంద్ర విద్యుత్‌శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ అధిక ధరలతో సగటు విద్యుదుత్పత్తి వ్యయం పెరిగి అంతిమంగా ప్రజలు చెల్లిస్తున్న కరెంటు ఛార్జీలపైనే ప్రభావం పడుతోందని భావించినట్లు తెలిపింది.అత్యధికంగా తెలంగాణ జెన్‌కోకే : దక్షిణాది రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలకు, ఎన్టీపీసీ ప్లాంట్లకు సింగరేణి బొగ్గు విక్రయిస్తోంది. సంబంధిత బిల్లులను మాత్రం వసూలు చేయలేకపోతోంది. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల విద్యుదుత్పత్తి సంస్థలు రూ.51,149 కోట్ల బిల్లులను సింగరేణికి బకాయి పెట్టినట్లు కేంద్రం గుర్తించింది. వీటిలో అత్యధికంగా తెలంగాణ జెన్?కో నుంచి రూ.20,952 కోట్లు, ఇదే రాష్ట్రానికి చెందిన డిస్కంల నుంచి రూ.27,379 కోట్లు సింగరేణికి పదేళ్లుగా బకాయి పడ్డాయి.మరి కారణం ఇదేనా! : సింగరేణికి మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో 1,200 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రం ఉంది. ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న కరెంటు మొత్తాన్ని తెలంగాణ డిస్కంలకే విక్రయిస్తున్నా, ఈ బిల్లులను ఎందుకు వసూలు చేయడం లేదని కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. కేంద్ర విద్యుత్?శాఖ నిబంధనల ప్రకారం కరెంటు సరఫరా చేసిన తర్వాత నెలవారీగా బిల్లును చెల్లించాలని విద్యుత్కేంద్రం నుంచి డిస్కంకు నోటీసు జారీ చేయాలి. ఇది అందుకున్న 90 రోజుల్లోగా ఏ డిస్కం అయినా తప్పనిసరిగా మొత్తం బిల్లు కట్టాల్సిందే. లేకుంటే కరెంటు ఉత్పత్తి, సరఫరా నిలిపివేసే అధికారం విద్యుత్కేంద్రానికి ఉంటుంది. కానీ, సింగరేణితో పాటు తెలంగాణ డిస్కంలు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉండటంతో కరెంటు సరఫరా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నందునే డిస్కంల నుంచి రావాల్సిన బకాయిలు రూ.27,379 కోట్లకు చేరాయి.ఇన్ని బకాయిలుండగా నిధులెలా? : ఇలాగే బొగ్గు కొన్న తెలంగాణ జెన్‌కో కూడా రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నందునే రూ.20,952 కోట్లు చెల్లించకున్నా బొగ్గు సరఫరా నిలిపివేయలేకపోతున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఈ స్థాయిలో బకాయిలుంటే ఇక వ్యాపార విస్తరణకు నిధులెక్కడి నుంచి సర్దుబాటు చేస్తారని, లాభాలు ఎలా చూపిస్తున్నారని సింగరేణి అధికారులను కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. బొగ్గు, కరెంటు ఉత్పత్తి, విక్రయాలు, బిల్లుల వసూళ్లన్నీ పక్కాగా ఉన్నట్లు రికార్డుల్లో రాస్తూ లాభాలు చూపుతున్న సింగరేణి సంస్థ అభివృద్ధి, వ్యాపార విస్తరణ, నెలనెలా జీతాలు, నిర్వహణ ఖర్చులకు అప్పులు తెస్తూ బ్యాంకులకు వడ్డీలు చెల్లిస్తోందని అధికారవర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదు

**– మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**




**వరంగల్:** వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలంలేదని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపలిటి 10 డివిజన్ మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ సహా మరో 50మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి దయాకర్‌రావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కేసిఆర్? వైపు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలలో విశ్వాసం కోల్పోతుందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చి రేండేళ్లు గడిచిన్పటికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే కేఆర్? నాగరాజు మున్సిపల్ ఎన్నికల ముందు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక్కటి లేదని ఎం మోహంతో ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ఎద్దెవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ చింతల యాదగిరి, మండల అధ్యక్షడు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపిపి అప్పారావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, వార్డుల ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధిక ఫీజులతో దోచుకుంటున్నారు అంతా దొంగలే



**నల్లగొండ, జనవరి 27:** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే సదరు స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తా'.'నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతా. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్?లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు.

# ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి ఇప్పటి వరకు కమిటీ జాడే లేదు



**హైదరాబాద్:** నగరంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడే ప్రభుత్వ యంత్రాంగం హడావిడి చేస్తోంది. అనంతరం ఆ ముందస్తు జాగ్రత్తలను పట్టిం చుకోవడం లేదు. నగరంలోని వాణిజ్య ప్రాంతాలు పాతబస్తీ, సికింద్రాబాద్‌లోని వారసత్వ కట్టడాలు చాలా ఉన్నాయి. ఆ పాత భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే నియంత్రించడానికి కష్టం అవుతుంది. దీంతో అగ్నిమాపక వ్యవస్థను బలోపేతం చేస్తామం టూ అధికారులు చెబుతూనే ఎప్పటికప్పుడు మర్చిపోతు న్నారు.గత ఏడాదిలో గుల్జార్‌హౌస్ ఘటనలో 17 మంది సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనపై విచారణ కమిటీ నియమిం చడంతో పాటు ఐదు ప్రభుత్వ శాఖలతో కమిటీ ఏర్పాటు చేస్తామని జిల్లా ఇన్?ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఆ కమిటీ జాడే లేదు.ఐదు శాఖల ఉన్నతాధికారులతో కమిటీ : గుల్జార్‌హౌస్ ఘటన అనంతరం జీహెచ్?ఎంసీ, అగ్నిమాపకశాఖ, రెవెన్యూ, పోలీసు, హైడ్రా ఉన్నతాధికారులతో కమిటీ వేయాలని నిర్ణయించారు. అధికారులు పాతబస్తీ, సికింద్రాబాద్ సహా ఇతర ప్రాంతాల్లోని పాత భవనాలు, ఇళ్లను స్వయంగా పరిశీలిస్తారని వివరించారు. అగ్నిమాపక శాఖ, పోలీసులు మొదట్లో కమిటీ ఏర్పాటుకు ముందుకొచ్చినా కార్యరూపం మాత్రం దాల్చలేదు. ఇప్పుడు జాగ్రత్తలు పాటించకపోతే అంతే సంగతులు! : నాంపల్లిలో ఫర్నీచర్ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగిన భవనమే కాదు, దాని చుట్టూ 50 ఏళ్లకు పైబడిన భవనాలున్నా యి. వాటిల్లో పాత విద్యుత్తు తీగలనే వాడుతున్నారు. ఇలాంటివి పాతబస్తీలో పత్తర్‌గట్టీ, మదీనా మార్కెట్, లాడ్‌బజార్ చెత్త బజార్, సర్దార్‌మహల రోడ్డు మార్గాల్లో 1000కి పైగా భవనాలు ఉన్నాయి.నాంపల్లి అగ్ని ప్రమాద దర్యాప్తు వేగవంతం : నాంపల్లి స్టేషన్ రోడ్డులోని శనివారం బచ్చాస్ ఫర్నీచర్ దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. అబిడ్స్ సీఐ పరశురామ్ కేసు నమోదు చేశారు. ఏసీసీ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో దర్యాప్తు మొదలుపెట్టారు. షోరూం రెండు సెల్లారు, ఐదు అంతస్తుల భవనాన్ని పోలీసు, అగ్నిమాపక, హైడ్రా అధికారులు తమ ఆధీనంలోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అంతేకాదు జేఎన్?టీయూ నిపుణుల బృందం సోమవారం మరోమారు ఘటనా స్థలాన్ని సందర్శించింది. ఫోరెన్సిక్?, ఫింగర్ ప్రింట్స్ నిపుణుల బృందం వివరాలు సేకరించింది. ప్రస్తుతం పోలీసులు పికెట్?ను ఏర్పాటు చేసి అక్కడికి ఎవరినీ అనుమతించడం లేదుమంటల వేడికి కాపాడలేకపోయిన కార్మికుడు : ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అఫ్జల్‌గంజ చెందిన దినేశ్ చేసిన సాహసాన్ని నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ప్రశంసించి సత్కరించారు. అయితే ఈ కుర్రాడు ఫర్నీచం దుకాణాల్లో కార్మికుడిగా పని చేస్తుంటాడు. దినేశ్‌కు అక్కడున్న వారితో పరిచయాలున్నాయి. యాదయ్య పిల్లలు ప్రణీత్?, అఖిల్?ను రోజూ పలకరించేవాడు. స్నేహితుడి నుంచి ప్రమాదం గురించి ఫోన్? రాగానే హిమాయత్‌నగర్ నుంచి నాంపల్లికి వచ్చానని దినేశ్? తెలిపారు. పిల్లలు మంటల్లో చిక్కుకున్నారని తెలిసి లోపలకు వెళ్లినట్లు చెప్పారు. అప్పటికే పొగ ఎక్కువ కావడం, ఆ మంటల వేడి తట్టుకోలేక బయటకు వచ్చానని, పిల్లల్ని కాపాడలేక పోయానంటూ యువకుడు భావోద్వేగానికి గురయ్యాడు.

# మేడారంలో ఈసారి 600 హుండీలు



**వరంగల్:** మేడారం)సమ్మక్క సారలమ్మ జాతరలో ఈసారి 600 హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో 470 హుండీలను ఏర్పాటు చేశారు. వనదేవతల గద్దెల ప్రాంగణం పెరగడంతో ఆ మేరకు హుండీల సంఖ్యను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. వీటికి పోలీసు శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఇది వరకు సమ్మక్క, సారలమ్మ జాతర గద్దెల ప్రాంగణం చిన్నదిగా ఉండేది. జాతర జరిగిన మూడు రోజులు భక్తులతో క్రిక్కిరిసి పోయేది. దీనితో హుండీలను ఏర్పాటు చేయడానికి చాలినంత స్థలం ఉండేది కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి ఉండదు. రూ101 కోట్ల వ్యయంతో తల్లుల గెద్దలను ఆధునీకరించారు. గద్దెల ప్రాంగణాలను గతంలో కన్నా విస్తరించారు. శిలాస్థంభాలతో సుందరీకరించారు. ఈ దృష్ట్యా ఈ సారి హుండీలను 600 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.క్యూఆర్‌కోడ్ ద్వారా..గత జాతర వరకు భక్తులు తమ కానుకల ను హుండీలో మాత్రమే వేసే అవకాశం ఉం దేది. ఈసారి డిజిటల్? పేమెంట్ల అవకాశం కల్పించారు. జాతర ప్రాంగణంలో క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులు స్కాన్ చేసి తమ కానుకలను నగదు రూపంలో ఫోన్? ద్వారా చెల్లించవచ్చు. దీంతో సాంప్రదాయిక గిరిజన జాతర ఆధునికతను సంతరించుకున్నట్లయింది.తగ్గుతున్న బెల్లం కొనుగోళ్లుమేడారం జాతర అంటే బంగారం (బెల్లం). జాతర వచ్చిందంటే బెల్లం కొనుగోళ్లు జోరుగా సాగుతాయి. కోరిన కోర్కెలు నెరవేరితే నిలువెత్తు బంగారం ఇస్తామని మొక్కుకోవడం ఆనవాయితీ. తులాభారం వేసి నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్? మారింది. భక్తులు నిలువెత్తు బంగారం చెల్లిస్తామన్న మొక్కును చెల్లించుకుంటున్నా రు కానీ అదిపూర్తిగా బెల్లం రూపంలో కాదు. భక్తు లు ఇది వరకటిలా తమ బరువును బట్టి తూగే బెల్లాన్ని మొత్తంగా కొనడంలేదు. మొత్తం బరు వులో తూగే బెల్లంలో ఒకటింట మూడో వంతు బెల్లం కొని మిగతా మొత్తాన్ని ఆ విలువ మేర కు నగదు రూపంలో హుండీలో వేస్తున్నారు. దీని వల్ల బెల్లాన్ని గద్దెల వరకు మోసుకు వెళ్లే శ్రమ తగ్గడమే కాకుండా అంత బెల్లాన్ని పంచిపెట్టడంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలుగుతున్నాయి. మరికొందరు భక్తులు బెల్లం బదులు చెక్కెర కొనుగోలు చేస్తున్నారు.

## ఆర్.ఐ సాయగౌడ్ కు కలెక్టర్ ప్రశంసా పత్రం



**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** భీమ్?గల్ మండల రెవెన్యూ విభాగంలో విశేష సేవలందించినందుకు గాను రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అన్నగోడల్లా సాయగౌడ్ జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్ ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పురస్కారం అందుకున్న అనంతరం సాయగౌడ్ మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకితభావంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఆర్.ఐ సాయగౌడ్ కు జిల్లా స్థాయి పురస్కారం దక్కడం పట్ల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ విభాగం అశ్విన్ బాబు, ఆర్.ఐలు మల్లేష్, స్వాతి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే జూనియర్ అసిస్టెంట్లు శివ, పల్లవి, హారిక, శారద, రజిత, అంజయ్య, శ్రీకాంత్, రికార్డ్ అసిస్టెంట్లు రాహుల్, నరేష్ తదితర సిబ్బందితో పాటు మండల ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## సాలూర తహశీల్దార్‌కు జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం



**బోధన్, నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** సాలూర మండల తహశీల్దార్ శశిభూషణ్ జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయనకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ప్రదర్శించడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారంలో శశిభూషణ్ వేగవంతమైన చర్యలు చేపట్టారని కొనియాడారు. నిస్వార్థ సేవలతో పరిపాలనను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా స్థాయి గుర్తింపు పొందిన తహశీల్దార్ శశిభూషణ్?కు మండల ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తహశీల్దార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులను కలిసిన భీమ్‌గల్ సర్వసమాజ్ నూతన కమిటీ






**నిజామాబాద్ జిల్లా, జనవరి 27(డీడీ9 వార్త) :** భీమ్?గల్ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీలు అంకితభావంతో పనిచేయాలని భీమ్?గల్ మండల తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్, ఎస్సై తిరుపతి కోరారు. మంగళవారం భీమ్?గల్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్వసమాజ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అధికారులకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రభుత్వ భూముల రక్షణ, భూ వివాదాల పరిష్కారం మరియు సంక్షేమ పథకాల అమలులో గ్రామ కమిటీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. శాంతిభద్రతల విషయంలో పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఎస్సై సూచించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పతని కృష్ణ మాట్లాడుతూ.. అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రఘు, క్యాషియర్ ఎస్.పి.భూమేష్, రైటర్ నిచ్చమల్ల రాజేశ్వ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రమాదం: ముగ్గురు అరెస్ట్

**విద్యార్థిని సంగీత మృతి కేసులో ఆటో డ్రైవర్, సహాయకుడు, ప్రిన్సిపాల్‌పై చర్యలు**

**వివరాలు వెల్లడించిన బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి**




**బాన్సువాడ, జనవరి 27(డిడి9 వార్త):** బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్లం క్యాంప్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో జరిగిన ప్రమాద ఘటనలో 8వ తరగతి విద్యార్థిని సంగీత (13) మృతి చెందిన కేసులో కీలక చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి ఆటో డ్రైవర్, సహాయకుడు, ప్రిన్సిపాల్?ను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించినట్లు బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి తెలిపారుడీఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం..ఈ నెల ఆదివారం సాయంత్రం సుమారు 7.40 గంటల సమయంలో, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత ఆదేశాల మేరకు ఆటో ద్వారా బాన్సువాడలోని ఆమె నివాసం నుంచి సుమారు 30 కుర్చీలను పాఠశాల క్యాంపస్?కు తరలించారు. కుర్చీలు దింపిన అనంతరం, 8వ తరగతి విద్యార్థిని సంగీతతో పాటు మరో ఐదుగురు విద్యార్థినీలు ఆటోలో క్యాంపస్ గేటు వద్ద దిగుతామని చెప్పగా, ఆటో డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా ముందుకు నడిపాడు.దీంతో భయాందోళనకు గురైన విద్యార్థినీలు నడుస్తున్న ఆటో నుంచి దిగేందుకు ప్రయత్నించగా, సంగీత కిందపడిపోవడంతో తీవ్ర గాయాలపాలైంది. ఆమెను చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మిగతా ఐదుగురు విద్యార్థినీలకు స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు.మృతురాలి తండ్రి కౌలసార్ బాలాజీ ఫిర్యాదు మేరకు బాన్సువాడ పీఎస్?లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసులో నిర్లక్ష్యంగా వాహనం నడిపిన ఆటో డ్రైవర్ కంద కాశీనాథ్, అతనితో పాటు ఉన్న ఆంగోత్ దస్రా, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ సునీతలను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.ఈ ఘటనపై ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, తో మాట్లాడి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించగా, ఎస్పీ తక్షణమే చర్యలు చేపట్టాలని స్పష్టం చేసినట్లు డీఎస్పీ తెలిపారు.



# మేలో దేవర-2 షూటింగ్

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది.'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

# జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు

## సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు



విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని నేడు సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' డబ్బింగ్ షురూ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్దలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.

# కొంటెగా కవ్విస్తున్న మీనాక్షి..




కాస్త గ్యాప్ దొరికితే చాలు సోషల్ మీడియాలో దూరిపోయే సెలబ్రిటీలు ఈమధ్య మరింత ఎక్కువైపోయారు. అందులో భాగంగానే సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ తో పాటు తమ ఉనికిని చాటుకోవడానికి ఇలా అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరికొంతమంది లంగా ఓణీలలో.. చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సంక్రాంతి హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి కొంటెగా కవ్విస్తూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంది.

ఎల్లో, మెరూన్ రెడ్ కాంబినేషన్లో ఉన్న లంగావోణీ ధరించిన ఈమె.. తన అందాలతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. కొంటెగా ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.." కొంచెం నాటీ..కొంచెం స్వీట్" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం మీనాక్షి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈమె అందాన్ని చూసి అభిమానులు ముగ్ధులు అవుతున్నారు. అంతేకాదు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అద్భుతం అంటూ కొంతమంది కామెంట్లు చేస్తుండగా.. మరికొంతమంది నెటిజన్స్ మీనాక్షి అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్ పెడుతున్నారు. ఇంకొంతమంది మీనాక్షి మన ఇంటి అమ్మాయి అంటూ ఎవరికి వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం.


మీనాక్షి మోడల్ గా తన కెరీర్ను ఆరంభించింది. 2018 లో మిస్ ఇండియాగా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్ నిలిచి అందరిని ఆశ్చర్యపరిచింది. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో హీరోయిన్గా నటించి తెలుగు తెరకు పరిచయమైంది . ఇకపోతే ఈ సినిమా సమయంలోనే సుశాంత్ తో మంచి స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం కాస్త అప్పుడప్పుడు కలిసి కనిపించే రేంజ్ కి వెళ్ళింది

# 20 ఏళ్లు పూర్తి చేసుకున్న హ్యాపీ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మూవీ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటి. కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2006లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ చిత్రం నేటితో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను షేర్ చేశారు. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల కాలాన్ని పూర్తి చేసుకున్న వేళ, తన జర్నీలో ఇది అత్యంత ఆనందాన్ని ఇచ్చిన చిత్రమని బన్నీ గుర్తుచేసుకున్నాడు. అద్భుతమైన విజన్‌తో ఈ కథను తెరకెక్కించిన దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహ నటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజా సంగీతాన్ని, సాంకేతిక నిపుణుల కృషిని ప్రశంసిస్తూనే, తన తండ్రి అల్లు అరవింద్ మరియు గీతా ఆర్ట్స్ సంస్థ అందించిన మద్దతును ఆయన కొనియాడారు. మలయాళంలో కూడా ఘనవిజయం సాధించి అక్కడ బన్నీకి బలమైన ఫ్యాన్ బేస్‌ను సంపాదించి పెట్టిన ఈ సినిమా జ్ఞాపకాలను అభిమానులు ప్రస్తుతం ట్రెండ్ చేస్తున్నారు.

# ఇది ప్లెక్సీ కాదు...
# కొత్త సినిమా ప్రకటన!




ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర వినూత్న ఆలోచనలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేయడం ఆసక్తికరంగా మారింది. సాధారణ ఫ్లెక్సీలా కాకుండా, సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందించిన ఈ ప్రకటన సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల 'షో టైమ్ – సినిమా తీద్దాం రండి' పేరుతో మూవీ మేకింగ్ రియాలిటీ షోను ప్రకటించిన అనిల్ సుంకర, ప్రతిభావంతులైన కొత్తవారికి అవకాశాలు కల్పించాలనే తన ఆశయాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఏటీవీ ఒరిజినల్స్ బ్యానర్‌పై కొత్త నటీనటులతో రూపొందించే చిత్రానికి 'ఎయిర్‌ఫోర్స్ బెజవాడ బ్యాచ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు.విజయవాడలోని ఓ ప్రముఖ కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యానర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మట్టివాసనతో, వినోదాత్మక సందేశంతో రూపొందించిన ఈ ప్రకటన ప్రత్యేకంగా నిలుస్తోంది. 'అమెరికాకి వెళ్లి మా బెజవాడ బ్యాచ్‌ని ఖాళీగా తిరక్కండిరా, ఏదో ఒక పని చేసుకోమని సలహాలు ఇచ్చేంత స్థాయికి ఎదిగిన మా అర్జున్‌కు స్వదేశాగమన శుభాకాంక్షలు' అనే సంభాషణ సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.విజయవాడ నేపథ్యంలో సాగే ఈ చిత్రం, నిరుద్యోగులైన నలుగురు యువకుల జీవితాల్లో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా రూపొందుతోంది. వారు తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురయ్యే కష్టాలు, ప్రతికూల పరిస్థితులను ఎలా అధిగమించారు? చివరికి ఎలా విజయం సాధించారు? అనేదే ఈ చిత్ర కథాంశం.



# రణబాలిలో ఎఐ ఉపయోగించలేదు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రాబోతున్న 'రణబాలి' టైటిల్ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ వీడియోలోని అద్భుతమైన విజువల్స్ చూసి, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రూపొందించినదని పలు జర్నలిస్టులతో పాటు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ వార్తలపై దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ స్పందిస్తూ.. 'రణబాలి' గ్లింప్స్‌లో ఎక్కడా ఎఐ వాడలేదని స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఇందులోని ప్రతి ఫ్రేమ్‌ను సాంకేతిక బృందం ఎంతో కష్టపడి సంప్రదాయ పద్ధతుల్లోనే డిజైన్ చేసిందని, కేవలం ఈ చిన్న వీడియో కోసమే తమ టీమ్ కొన్ని నెలల పాటు శ్రమించిందని ఆయన వెల్లడించారు. 'టాక్సీవాలా' తర్వాత రాహుల్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా 1854 -1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోంది. రష్మిక మందన్న 'జయమ్మ' పాత్రలో నటిస్తుండగా, అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. విజయ్ దేవరకొండను ఒక వీరుడిలా చూపిస్తూ భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న విడుదల కానుంది.